శంషాబాద్ నుంచి హో చిమిన్‌కు నూతన విమాన సర్వీస్

శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి హో చిమిన్‌కు నూతన విమాన సర్వీసును ప్రారంభిస్తున్న సీఈవో ప్రదీప్ పణికర్ తదితరులు

శంషాబాద్ రూరల్, మార్చి 19: శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి వియట్నాం దేశంలోని హోచిమిన్ నగరానికి నూతన విమాన సర్వీస్‌ను ప్రారంభించినట్లు ఎయిర్‌పోర్టు సీఈవో ప్రదీప్ పణికర్ తెలిపారు. బుధవారం శంషాబాద్(హైదరాబాద్) ఎయిర్‌పోర్టు నుంచి వియట్నాం దేశంలోని హోచిమిన్ నగరానికి నాన్ స్టాప్ విమాన సర్వీసులు ప్రారంభించినట్లు తెలిపారు. రెండు దేశాల మధ్య పర్యాటకాన్ని పెంపొందించడంలో తోడ్పడుతుందని వివరించారు. వాణిజ్య సంబంధాలు, పెట్టుబడి అవకాశాలను మెరుగుపర్చేలా చేయనుందని చెప్పారు. వారంలో మంగళ, గురువారం రెండు సర్వీసులుంటాయని వివరించారు. విజట్ జెట్ వైస్ ప్రసిడెంట్ డో జువాన్ క్వాంగ్ మాట్లాడుతూ భరతదేశానికి వియత్ జెట్‌కు కీలకమని వివరించారు. దేశం వేగంగా అభివృద్ధిలో ముందుకు సాగడానికి ఇరుదేశాల విమాన సర్వీసులు ఉపయోగపడుతాయని తెలిపారు.

TELANGANA STATE CO-OPERATIVE APEX BANK LTD.
(State Govt. Partnered Scheduled Bank) # 4-1-441, Troop Bazar, Hyderabad-500 001.
BRCC, Bkg. Department. Ph.: 040-24685557, www.tgcab.in

237th GOLD AUCTION NOTICE

Public auction of pledged gold ornaments pertaining to the Gold Loan defaulters under Normal and Commercial gold loans as per the list given below will be held at the Bank's Head Office premises situated at Troop Bazar, Hyderabad on **27.03.2025** The EMD of **Rs. 10,000/-** will be collected in Cash on production of PAN & Residence Proof (Xerox) along with originals between **01.00 PM and 01.30 PM** and the auction will begin at **01.30 PM.** Publication charges will be loaded for the loan A/Cs published today and closed on or after **20.03.2025.** The Bank has right to cancel / postpone the auction without any notice. **Further GST @ 3% will be charged on the bid amount as per the directions of Government of India.**

NARAYANAGUDA BRANCH: 787/20535, G. Saritha, 2-2-1146/36, New Nallakunta, Hyd. **JUBILEE HILLS BRANCH:** (1) 785/9638, Ayya Naresh Mohan, F.No. 306, Bandari Layout, Nizampet, Hyd. (2) 787/31882, K. Veeresh, 8-2-393/82/G/16, Filmnagar, Hyd. (3) 787/31915, KVVS Surya Narayana, F.No. 501, P.No. 13, Moti Nagar, Hyd. (4) 787/31922, Ayireni Vijaya Laxmi, 1-110/A/16/1, Gopal Reddy Nagar, Hyd. (5) 787/31929, B. Srinivas Rao, 7-1-414/24, 102, Srinivasa Colony East, SR Nagar, Hyd. (6) 787/31937, V. Leela Rajesh, H.No. 8-1-328/GF 89, Mahathma Gandhi Nagar, Hyd. **GACHBOWLI BRANCH:** 787/11991, B. Vasanth, P.No. 87, 46, Gowlododdi, Vivekananda colony, Hyd. **SUCHITRA BRANCH:** 787/5044, Kumaraswamy Rajeshkumar M, HNo. 3-5-68, Rajamohalla, Narayanaguda, Hyd. **BADANGPET BRANCH:** (1) 787/6613, M. Bharath Kumar, H.No. 10-6-220, Brindavan Colony, Saroornagar, Hyd. (2) 787/6617, B. Jagadeeshwari, H.No. 64/6, Jnnurm Colony, Kurmalguda, Balapur. (3) 787/6701, N. Deepak Reddy, H.No. 2-21, P. No. 8, Shiridi Sai Nagar, Badangpet, Hyd.

Sd/- Dy. GENERAL MANAGER, (BRCC)

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర
బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర
ఒక పరివార్ ఒక్ బ్యాంక్
జోనల్ కార్యాలయం: ఇం.నెం. 4-3-448 నుండి 460 & 465 నుండి 468, మొదటి అంతస్తు, వినూత్న పిట్టీస్ మెజెస్టి, గోపాల్ బాగ్, బ్యాంక్ స్ట్రీట్ దగ్గర
కోఠి, హైదరాబాద్. ప్రధాన కార్యాలయం: లోక్‌మంగళ్, 1501, శివాజీనగర్, పూణె-5

స్వాధీనతా ప్రకటన (రూల్ 8(1) (స్థిరాస్తుల కొరకు) సెక్షన్ 13(4) క్రింద

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడే సెక్షన్ 13(2) మరియు క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి రుణగ్రహీత(లు) **మెసర్స్ ఎస్‌విజి ఇన్‌ఫ్రా మరియు గ్యారంటార్లు శ్రీ సుబ్రమణ్యం సిస్టా, శ్రీమతి అన్నపూర్ణ సిస్టా మరియు శ్రీమతి నాగమణి సిస్టా** వారికి **29-10-2024 తేదీనాటి డిమాండ్ నోటీసు** జారీ చేసి సదరు నోటీసులో తెలిపిన మొత్తం **రూ. 2,91,25,668/- (రెండు కోట్ల తొంబై ఒక్క లక్షల ఇరవై ఐదు వేల ఆరు వందల అరవై ఎనిమిది రూపాయలు మాత్రమే) ప్లస్ డిఫాల్ట్ తేదీనుండి చెల్లుబాటగు రేటుపై దానిపై లెక్కించని వడ్డీ** మరియు ఖర్చులు, వ్యయాలు, మరియు ఇతర చార్జీలతో సహా తిరిగి చెల్లించవలసిందిగా కోరుతున్నారు.

రుణగ్రహీతలు మరియు గ్యారంటార్ (లు) సదరు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4) క్రింద ఆతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ అధీకృత అధికారి దిగువ వివరించబడిన ఆస్తిని **17-03-2025**న స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతలు, హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఏవిధమైన లావాదేవీ నిర్వహించరాదని మరియు సదరు ఆస్తితో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు పైన తెలిపిన సదరు మొత్తం కొరకు **బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర** యొక్క చార్జ్‌కు లోబడి ఉంటాయని ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

బ్యాంక్‌కు తాకట్టు పెట్టబడిన మరియు బ్యాంకుచే స్వాధీనం చేసుకోబడిన ఆస్తుల వివరాలు దిగువ ఇవ్వబడినవి:

1. శ్రీమతి నాగమణి సిస్టా పేరున కలిగి ఉండి నార్త్ కమలానగర్, కుశాయిగూడ, GHMC కాప్రా సర్కిల్, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ-500062 వద్ద గల సర్వే నెం.319, ప్లాట్ నెం.4పై ఇం.నెం.1-8-55 కలిగిన 450 చ.గజాలు భూమి విస్తీర్ణంతో గ్రౌండ్ మరియు 1వ అంతస్తు మెట్లతో నివాస ఇండిపెండెంట్ ఇల్లు ఈక్వటబుల్ మార్ట్‌గేజ్. సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం. ప్రభుత్వ భూమి, పడమర: ప్లాట్ నెం.5, దక్షిణం: ప్లాట్ నెం.1, ఉత్తరం: 215 అ. రోడ్.
2. శ్రీమతి అన్నపూర్ణ సిస్టా పేరున కలిగి ఉండి మదీనగూడ గ్రామం, శేరిలింగంపల్లి మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ-500049 వద్ద గల, సర్వే నెం.21, 22/ఎ మరియు 22/బిలో ప్లాట్ నెం.లు 19, 20, 23 మరియు 24పై 65 చ.గజాలు లేదా 54.34 చ.మీ (మొత్తం 880 చ.గజాలలో) భూమి అవిభాజ్య వాటాతో సహా కామన్ ఏరియా మరియు కార్ పార్కింగ్ తో సహా, 1660 చ.అ. దాని ప్లింత్ ఏరియా కలిగిన రాయ్‌కార్ రెసిడెన్సీ II యొక్క 1వ అంతస్తులో ఫ్లాట్ నెం.102 అడిషనల్ ఈక్వటబుల్ మార్ట్‌గేజ్. సరిహద్దులు: తూర్పు: ఖాళీ, పడమర: ఖాళీ, దక్షిణం: కారిడార్, ఉత్తరం: ఖాళీ,

* 03.01.2025 మరియు 16.01.2025న జారీ చేయబడిన స్వాధీనత ప్రకటన ఉపసంహరించుకోబడినది.

ప్రదేశం: హైదరాబాద్, తేది: 17-03-2025.

సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర.

జాతీయస్థాయిలో పసిపిల్లల విక్రయాల నెట్‌వర్క్

- ఆశ వర్కర్.. దవాఖాన సూపర్ వైజర్ మిలాఖత్
- వివిధ రాష్ట్రాల్లో పిల్లల విక్రయాలు
- 25 మంది పసి పిల్లలను విక్రయించిన ముఠా
- 16 మందిని రెస్క్యూ చేసి, 9 మంది ఆచూకీ కోసం ఆరా..
- తాజాగా 27 మంది అరెస్ట్
- రాచకొండ సీపీ సుధీర్‌బాబు వెల్లడి

రెస్క్యూ చేసిన పసిపిల్లల మాస్క్‌తో ఫొటోలు, నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న ఫోన్లను చూపిస్తున్న సీపీ సుధీర్‌బాబు

సిటీబ్యూరో, మార్చి 19(నమస్తే తెలంగాణ): పసిపిల్లలను విక్రయిస్తున్న అంతర్రాష్ట్ర విక్రయ ముఠాలకు చెందిన భారీ నెట్‌వర్క్‌ను రాచకొండ పోలీసులు ఛేదించి 16 మందిని రెస్క్యూ చేయగా.. మరో 9 మంది ఆచూకీ కోసం ప్రయత్నిస్తున్నారు. గుజరాత్ నుంచి హైదరాబాద్‌కు పసిపిల్లలను విక్రయిస్తున్న ముఠాను గత నెలలో మల్కాజిగిరి ఎస్‌ఓటీ, చైతన్యపురి పోలీసులు సంయుక్తంగా అరెస్ట్ చేశారు. ఆ ముఠాలోని నిందితులను విచారించగా.. ఐదు మాడ్యూల్స్ సమాచారం లభించిందని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు వెల్లడించారు. బుధవారం ఎల్బీనగర్‌లోని క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ ఘటనకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. హైదరాబాద్‌కు చెందిన కోల కృష్ణవేణి, దీప్తి ముఠా గజరాత్‌కు చెందిన వందనతో కలిసి పసిపిల్లలను విక్రయిస్తున్నట్లు గుర్తించి గత నెలలో అరెస్ట్ చేసి నలుగురు పసిపిల్లలను రెస్క్యూ చేసి, ఆ పసిపిల్లలను కొనుగోలు చేసిన వారిని సైతం అరెస్ట్ చేశామన్నారు. ఈ ముఠాలోని ముగ్గురు ప్రధాన నిందితులను విచారించగా.. వారు నిర్వహించిన వేర్వేరు నెట్ వర్క్‌లకు సంబంధించిన సమాచారం లభించిందని సీపీ వివరించారు. దాని ఆధారంగా పసిపిల్లల నెట్‌వర్క్‌ను ఛేదించేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపి మహారాష్ట్ర, ఉత్తర(ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, వెస్ట్‌బెంగాల్, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు విస్తరించిన ఈ నెట్‌వర్క్‌పై ఆరా తీయగా.. తాజాగా 10 మందిని రెస్క్యూ చేశామన్నారు.

కొన్నవారు అరెస్ట్..!

తాజా ఘటనలో కీలక నిందితురాలైన అమూల్యతో పాటు ఆమెకు సహకరించిన మధ్యవర్తులు మహారాష్ట్రకు చెందిన వైశాలి భీమ్‌రావు వాస్నిక్, హైదరాబాద్‌కు చెందిన జన్‌పల్లి కార్తీక్, సజ్జన్ అగర్వాల్, బానాల మంగయ్య, రమరామ్ అశోక్, షేక్ ఇస్మాయిల్, మచార్ల వంశీ కృష్ణ, అసీఫాబాద్‌కు చెందిన బోదాస్ నాగరాజులతో పాటు పిల్లలను కొనుగోలు చేసిన 17 మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. పిల్లలు లేని వారు నిబంధనల మేరకు దత్తత తీసుకోవాలని, ఇలా అక్రమ పద్ధతిలో పిల్లలను కొనగోలు చేయడం నేరమవుతుందని సీపీ హెచ్చరించారు. పిల్లలను చట్టబద్ధంగా దత్తత తీసుకోవాలని, అందుకు కొన్ని నియమ నిబంధనలున్నాయన్నారు. కాగా, ఈ కేసులో గుర్తించిన పిల్లలను రెస్క్యూ చేసేందుకు ప్రత్యేక బృందాలు తమ పని కొనసాగిస్తున్నాయన్నారు. జాతీయ స్థాయిలో నెట్‌వర్క్ నిర్వహిస్తున్న పసిపిల్లలను విక్రయించే అంతర్రాష్ట్ర ముఠాలకు సంబంధించి లోతైన దర్యాప్తు జరపాల్సి ఉందన్నారు. పసిపిల్లల విక్రయాల ముఠాల నెట్‌వర్క్‌ను ఛేదించడంలో కీలకంగా వ్యవహరించిన ఎస్‌ఓటీ సిబ్బందికి సీపీ రివార్డులు అందించారు. ఈ సమావేశంలో మల్కాజిగిరి ఎస్‌ఓటీ డీసీపీ రమణారెడ్డి,అదనపు డీసీపీ నంద్యాల నర్సింహారెడ్డి, ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్య, ఇన్‌స్పెక్టర్లు జానయ్య, చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

దవాఖాన సూపర్‌వైజర్‌తో ఆశ వర్కర్ మిలాకత్

మలక్‌పేట్‌కు చెందిన ఆశ వర్కర్ అమూల్యకు మలక్‌పేట ఏరియా దవాఖానలో సూపర్‌వైజర్‌గా పనిచేసే ఇస్మాయిల్‌తో పరిచయం ఏర్పడింది. ఆశ వర్కర్ కావడంతో అందరి గురించి తెలుసుకునే అవకాశముంటుందని, అదే క్రమంలో పిల్లలు లేని వారిని గుర్తించాలంటూ ఇస్మాయిల్ ఆమెకు సూచించాడు. ఇందులో భాగంగా అమూల్య బంధువైన చౌటుప్పల్‌కు చెందిన సుగుణమ్మకు పిల్లలు లేరని గుర్తించి 2022లో ఆమెకు ఒక మగపిల్లవాడిని విక్రయించారు. అందులో రూ.30వేల చొప్పున ఇద్దరు లాభం పంచుకున్నారు. ఆ తరువాత అమూల్యకు కోల కృష్ణవేణి, దీప్తి టీమ్‌తో పరిచయం ఏర్పడింది. మొదట ఒకటి రెండుసార్లు ముగ్గురు కలిసి పిల్లలను విక్రయించారు. ఆ తరువాత కృష్ణవేణి, అమూల్య, దీప్తి వేర్వేరుగా పిల్లల విక్రయాలు చేస్తూ తమ సొంత నెట్‌వర్క్‌లను ఏర్పరుచుకున్నారు. కృష్ణవేణి ద్వారా విక్రయించిన నలుగురిని గతంలోనే పోలీసులు రెస్క్యూ చేశారు. తాజాగా.. దీప్తి నెట్‌వర్క్‌తో 11, అమూల్య నెట్‌వర్క్ నుంచి మరో 10 మంది పిల్లలను విక్రయించినట్లు పోలీసులు గుర్తించారు. ఈ మేరకు పసిపిల్లలను విక్రయించిన కోల్‌కత్తా, చెన్నై, బెంగళూర్, హైదరాబాద్, గుంటూర్ ప్రాంతాలకు ప్రత్యేక బృందాలను పంపించి తాజాగా 10 మంది పసిపిల్లలను రెస్క్యూ చేశారు. ఇప్పటి వరకు 25 మందిని ఈ ముఠాలు విక్రయించినట్లు తేలిందని, 9 మంది పిల్లల ఆచూకీని గుర్తించాల్సి ఉందని పోలీసులు తెలిపారు. ఆడ పిల్లలను రూ.2లక్షలకు కొని రూ.4లక్షలకు విక్రయిస్తుండగా, మగ పిల్లలను రూ.4లక్షలకు కొని రూ.6లక్షలకు ఈ ముఠాలు విక్రయిస్తున్నారు.

ప్రజల ఆరోగ్యంపై నిర్లక్ష్యం..

దవాఖానలకు అంతంతే బడ్జెట్ కేటాయింపులు

సిటీబ్యూరో, మార్చి 19 (నమస్తే తెలంగాణ): ప్రజల ఆరోగ్యంపై కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి తన నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శించింది. రోజురోజుకు పెరుగుతున్న రోగుల సంఖ్యను దృష్టిలో పెట్టుకుని గ్రేటర్ పరిధిలోని ఆయా దవాఖానల అవసరాలకు అనుగుణంగా బడ్జెట్‌లోఒ కేటాయింపులు జరగలేదని పలువురు వైద్యసిబ్బంది ఆరోపిస్తున్నారు. దవాఖానల పడకలు పెంచడం, కొత్త భవనాలు, కొత్త వైద్య పరికరాలు, దవాఖానల విస్తరణపై పెద్దగా దృష్టిపెట్టకపోవడం, దవాఖానల అభివృద్ధి కోసం నామమాత్రపు కేటాయింపులపై రోగులు పెదవి విరుస్తున్నారు. ఇటీవలే రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో కొత్త మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేయడమే కాకుండా ఉస్మానియా, గాంధీ వంటి స్పెషాలిటీ టీచింగ్ హాస్పిటల్స్ నుంచి పెద్ద ఎత్తున వైద్యాధికారులను ఆయా టీచింగ్ కళాశాలలు, వాటికి అనుబంధంగా ఉన్న టీచింగ్ హాస్పిటల్స్‌కు బదిలీ చేసిన విషయం తెలిసిందే. అయితే కొత్తగా మంజూరైన మెడికల్ కళాశాలలన్నీ ఏరియా, జిల్లా హాస్పిటల్స్‌లలో ఇరుకైన తాత్కాలిక భవనాల్లో నిర్వహిస్తున్నారు. అయినప్పటికీ ఈ కొత్త టీచింగ్ హాస్పిటల్స్‌కు ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవడం గమనార్హం.

ఉస్మానియాను మరిచారా..

బడ్జెట్ ప్రసంగంలో ఉస్మానియా నూతన భవన నిర్మాణానికి రూ.2700కోట్లు అంటూ ప్రస్తావించారు కానీ బడ్జెట్ కేటాయింపులో మాత్రం ఉస్మానియా నూతన భవన నిర్మాణాన్ని ప్రస్తావించకపోవడం విడ్డూరం. ఇక బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నాలుగు సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్స్ నిర్మాణ పనులకు సంబంధించి కూడా ఈసారి బడ్జెట్‌లో ప్రస్తావించకపోవడం గమనార్హం. అంతే కాకుండా దవాఖానల్లో మౌలిక సదుపాయాలు, నూతన భవనాలు, అత్యాధునిక వైద్య పరికరాలు తదితర అంశాలపై కూడా ఈ బడ్జెట్‌లో సర్కార్ నిర్లక్ష్య వ్యఖరి ప్రదర్శించినట్లు ప్రజలు మండిపడుతున్నారు.

నిమ్స్‌కు తూతూ మంత్రంగా కేటాయింపులు:

నిమ్స్‌లో అత్యవసర వైద్యపరికరాల కోసం 16.50కోట్లు, నిమ్స్‌లో ఆరోగ్యశ్రీ లేని నిరుపేద రోగులకు ఉచిత వైద్యసేవలు అందించడం కోసం బీపీఎల్ కింద రూ.7.90కోట్లు, క్యాపిటల్ నిధుల కింద మరో రూ.50కోట్ల బడ్జెట్‌ను కేటాయించారు. ఇక ఎంఎన్‌జే క్యాన్సర్ దవాఖానలో నూతన భవనాల నిర్మాణం కోసం రూ.4కోట్ల చొప్పున బడ్జెట్ కేటాయించారు.

ఊసే లేని ఇతర దవాఖానలు:

నిమ్స్, ఎంఎన్‌జె మినహా ఉస్మానియా, గాంధీ, నిలోఫర్, కోఠి ఈఎన్‌టీ, సుల్తాన్‌బజార్, పేట్లబుర్జ్ ప్రసూతి దవాఖానలు, ఎర్రగడ్డ ఛాతీ దవాఖాన, మానసిక రోగుల దవాఖాన, నల్లకుంట కోరంటి తదితర టీచింగ్ హాస్పిటల్స్ అభివృద్ధి కోసం ఈ బడ్జెట్‌లో కేటాయింపులు పెద్దగా కనిపించలేదు.

గాజులరామారంలో చోరీ

22 తులాల బంగారం, 80 తులాల వెండి, రూ.15వేల నగదు అపహరణ

దుండిగల్, మార్చి19: ఇంటి తాళాన్ని బద్దలు కొట్టి అందినకాడికి దోచుకెళ్లిన ఘటన సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన ప్రకారం.. కర్నూలు జిల్లాకు చెందిన జాఫర్‌మియా కుటుంబం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారంలోని వీనస్ ఎన్‌క్లేవ్‌లో స్థిరపడింది. రంజాన్ మాసం కావడంతో ఇంటికి తాళం వేసి పక్షం రోజుల కిందటే జాఫర్ మియా కుటుంబసభ్యులతో కలిసి కర్నూలు వెళ్లారు. ఆదివారం అతడి కొడుకు గాజులరామారంలోని తన ఇంటికి వెళ్లి తిరిగి కర్నూల్ వెళ్లాడు. అయితే సోమవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు తాళం పగులగొట్టి ఇంట్లో దొంగతనానికి పాల్పడినట్టు స్థానికులు సమాచారం ఇవ్వడంతో జాఫర్‌మియా మంగళవారం ఇంటికి వచ్చి పరిశీలించగా.. 22 తులాల బంగారు ఆభరణాలు, 80 తులాల వెండి వస్తువులతో పాటు రూ.15వేల నగదు చోరీకి గురైనట్లు గుర్తించారు. దీంతో సూరారం పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భార్య వేధింపులు భరించలేక.. భర్త ఆత్మహత్య

బంజారాహిల్స్, మార్చి 19:'నా భార్య పెట్టే వేధింపులు భరించడం ఇక నా వల్ల కాదు..','ఇలాంటి జీవితం నేను కోరుకోలేదు..','గూండాలతో ఏదో ఒక రోజు నన్ను చంపించడం ఖాయం..','చీటికిమాటికి పోలీసులకు ఫోన్ చేసి జైలుకు పంపిస్తా' అంటూ బెదిరిస్తోంది'..మీరంతా జాగ్రత్త...అంటూ తల్లికి కాల్ చేసిన ఓ వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. మృతుడి తల్లి ఇచ్చిన ఫిర్యాదులోని వివరాల్లోకి వెళితే.. నిజామాబాద్ జిల్లా బాన్సువాడ మండలం బుదిమి గ్రామానికి చెందిన మహ్మద్ నవాజ్(35) సినీ పరిశ్రమలో కెమెరామెన్‌గా పని చేస్తుంటాడు. 2020లో నవాజ్ జీడిమెట్ల ప్రాంతానికి చెందిన శ్వేతారెడ్డి అనే యువతిని ప్రేమ వివాహం చేసుకున్నాడు. పెళ్లైన కొన్నాళ్లు బాగానే ఉన్నా వీరి మధ్య గొడవలు ప్రారంభమయ్యాయి. దీంతో భర్త నవాజ్‌పై భార్య శ్వేతారెడ్డి కరీం నగర్, బాలానగర్, బాన్సువాడ పోలీస్ స్టేషన్లో వేధింపుల కేసులు పెట్టింది. పోలీసులు కౌన్సెలింగ్ ఇవ్వడంతో వారిద్దరూ కలిసి కృష్ణానగర్లో నివాసం ఉంటున్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 16న సాయంత్రం తన తల్లి సాబెరా బేగంకు కాల్ చేసిన నవాజ్‌తీవ్రంగా ఏడుస్తూ తన భార్య పెట్టే వేధింపుల గురించి చెప్పాడు. సొంతూర్‌లో ఉన్న రూ.30లక్షల విలువైన ఆస్తిని తన పేరుతో రాయాలంటూ టార్చర్ పెడుతుందని, స్థానిక రౌడీలతో తనను కొట్టించడంతోపాటు తిండి పెట్టకుండా రోజులపాటు ఆకలితో ఉండేలా చేస్తుందని, ఎప్పుడు పడితే అప్పుడు పోలీసులకు ఫోన్ చేసి జైల్లో వేయిస్తా అంటూ బెదిరిస్తుందని.. తనకు ఇలాంటి జీవితం అవసరంలేదు, ఏదో ఒకరోజు తాను భార్య చేతిలో చావడం ఖాయం అంటూ.. ఆత్మహత్య చేసుకోవడం మినహా మరో మార్గం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశాడు. తల్లికి కాల్ చేసిన తర్వాత అదేరోజు రాత్రి తన గదిలో ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న తల్లి మరుసటి రోజు ఉదయం జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కోడలి వేధింపుల వల్లనే తన కొడుకు ఆత్మహత్య చేసుకున్నాడని ఫిర్యాదులో పేర్కొంది. పోలీసులు బీఎన్ఎస్ 194సెక్షన్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మటన్ దుకాణాలపై టాస్క్‌ఫోర్స్ దాడులు

రూ.8లక్షల విలువైన నిల్వ మాంసం స్వాధీనం

సిటీబ్యూరో, మార్చి 19 (నమస్తే తెలంగాణ):నగరంలోని పలు మాంసం దుకాణాలపై సౌత్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు బుధవారం దాడులు నిర్వహించారు. మంగల్‌హాట్ పరిధిలోని చిస్తి చమన్ దర్గా వద్ద ఏటు జెడ్ మటన్ దుకాణంలో అక్రమంగా నిల్వ ఉంచిన రూ.8లక్షల విలువైన 12 టన్నుల మాంసాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దుకాణ నిర్వాహకుడు మహమ్మద్ అఫ్రోజ్ హోల్‌సేల్ పేరిట పలు హోటల్స్, పెళ్లిళ్లు, శుభకార్యాలకు ఈ మాంసాన్ని సప్లై చేస్తున్నట్లుగా పోలీసులు చెప్పారు. ఈ దాడులు వెస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు, గోషామహల్ వెటర్నరీ డాక్టర్‌తో కలిసి నిర్వహించగా.. అఫ్రోజ్‌ను అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

కేసీఆర్ ప్రాజెక్టులకు..

(మొదటిపేజీ తరువాయి)

నగరంలో వరద నీటి నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించింది. అందుకు అనుగునంగా ఫ్లడ్ వాటర్ మేనేజ్‌మెంట్ ప్రాజెక్టులను చేపట్టింది. రూ. 150 కోట్ల అంచనా వ్యయంతో నగరావ్యాప్తంగా రెయిన్ వాటర్ ఛానళ్లను ఆధునీకరించింది. అలా చేపట్టిన ప్రాజెక్టును సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందుబాటులోకి వచ్చాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల కాలంలో రేవంత్ రెడ్డి ప్రారంభించిన బైరామల్‌గూడ్, జూపార్క్ నుంచి ఆరాంఘర్ వరకు నిర్మించిన ఫ్లైఓవర్‌ను డిసెంబర్ నెలలో ప్రారంభించింది. నగరంలో వరద నియంత్రణకు బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన ఎస్ఎన్‌డీపీ ప్రాజెక్టులో భాగంగా చేపట్టిన పనులకు కాంగ్రెస్ పార్టీ గడిచిన 15 నెలలుగా టెండర్లు పిలవలేకపోయింది. 34 చోట్ల పనులు చేపట్టాల్సి ఉన్నా... ఇప్పటికీ నత్తనడకన సాగుతున్నాయి. గత ప్రభుత్వం ఎస్ఎన్‌డీపీ తొలి దశ ప్రాజెక్టు కోసం 985 కోట్లతో చేపడితే... రెండో దశ ఎస్ఎన్‌డీపీ ప్రాజెక్టు కోసం రూ. 528 కోట్లతో ప్రారంభించింది కానీ ఇప్పటి టెండర్ దశలోనే ఉన్నాయి.

అడిగిన దాంట్లో సగమే

(మొదటిపేజీ తరువాయి)

పూర్తి కావాలంటే భూ సేకరణ అత్యంత కీలకం. పనులకు ఎంత ఖర్చు అవుతుందో? భూ సేకరణకు దాదాపు అంతే వ్యయం అవుతున్నది. ఇందులో భాగంగానే రూ.400కోట్లు భూ సేకరణకు అవసరమని జీహెచ్ఎంసీ కోరితే సర్కారు కేవలం రూ.18.11కోట్లు మాత్రమే కేటాయించింది. దీనికి తోడు అప్పుల ఊబిలో ఉన్నాం...రూ.1500కోట్ల మేర కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాలని...కొత్త ప్రాజెక్టులకు నయా పైసా లేదని.. క్యాపిటల్ వర్క్స్‌కు రూ.1000కోట్లు కావాలని అడిగితే ఒక్క రూపాయి కేటాయించకపోవడం గమనార్హం. గ్రేటర్ అభివృద్ధి విషయంలో సర్కారు పట్ల ప్రజలు పెదవి విరుస్తుండడం గమనార్హం.

శ్వేతపత్రం విడుదల చేయండి

జీహెచ్ఎంసీలో రోజురోజుకు పెరిగిపోతున్న ప్రజా సమస్యల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఏ మాత్రం లేదని బడ్జెట్ కేటాయింపులో తేలిపోయింది. బడ్జెట్‌లో అరకొర కేటాయింపులతో హైదరాబాద్ నగరాన్ని మరింత అభివృద్ధి ఏ విధంగా చేస్తారో ప్రభుత్వం సమాధానం చెప్పాలి. ముఖ్యంగా గతేడాది రూ. 10వేల కోట్లు కేటాయించామని ప్రకటించిన మేయర్..ఈ నిధుల విడుదలపై తక్షణమే శ్వేత పత్రం విడుదల చేయాలి. వాస్తవిక అంచనాలతో బడ్జెట్ రూపొందించకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం. – ఆవుల రవీందర్ రెడ్డి, జీహెచ్ఎంసీ మాజీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, కార్పొరేటర్

సర్కారుకు జీహెచ్ఎంసీ బడ్జెట్ ప్రతిపాదనలు

అంశం	రూ. కోట్లలో
హెచ్ సిటీ ప్రాజెక్టు	4000
భూసేకరణకు	400
ప్రొఫెషనల్ ట్యాక్స్ (వృత్తిపన్ను)	300
మోటార్ వెహికల్ ట్యాక్స్‌కు	75
డెబిట్ సర్వీస్‌లకు	1200
ప్రాపర్టీ ట్యాక్స్ ప్రభుత్వ శాఖలు	107
క్యాపిటల్ వర్క్స్	1000
ఎస్సీ ఎస్‌డీపీఎఫ్	315
ఎస్టీ ఎస్‌డీఎఫ్‌లకు	185

కేటాయింపులను పరిశీలిస్తే..

అంశం	రూ.కోట్లలో
హెచ్ సిటీ ప్రాజెక్టుకు	2654
భూ సేకరణకు	18.11
ప్రొఫెషనల్ ట్యాక్స్	10
మోటారు వెహికల్ ట్యాక్స్	0.10
15వ ఫైనాన్స్ నిధులు	419

బెట్టింగ్‌ల్ల